ప్రకాశం జిల్లా తేది:16.09.2022

హత్య కేసుగా నమోదు కాబడిన నేర స్థలాన్ని స్వయంగా పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐ.పి.ఎస్ గారు

ఘటనపై ఆరా.....కేసును త్వరితగతిన ఛేదించటానికి అధికారులకు కీలక సూచనలు జారీ.

ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని పెళ్ళూరు సమీపంలో సదరన్ రాక్స్ & మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ దగ్గర తేది:15.09.2022 న సాయంత్రం హత్య కేసుగా నమోదు కాబడిన నేర స్థలమునకు ఈ రోజు జిల్లా ఎస్పీ గారు స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి, ఆ చుట్టుపక్కల ప్రాంతాలను తనిఖీ చేసారు. జరిగిన ప్రాంతంలో క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ లచే ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయించారు.

అక్కడ ఉన్న వర్కర్స్ తో ఎస్పీ గారు మాట్లాడి పలు విషయాలపై ఆరా తీశారు. స్థానికుల సమాచారం ప్రకారం సదరన్ రాక్స్ కంపెనీలో క్రేను ఆపరేటర్ గా పనిచేస్తున్న మధ్యప్రదేశ్ కు చెందిన ఓంకుమార్ అనే వ్యక్తి మద్దిపాడు గ్రోత్ సెంటర్ లో పని చేస్తున్న తన స్నేహితులు గంగేశ్వర్ సింగ్ 25 (సం.)మరియు కైలాష్ కుమార్ వద్దకు వెళ్లి వారితో సదరన్ రాక్స్ కంపెనీవద్దకు 14వ తేదీ రాత్రి వచ్చి ఓం కుమార్ ఉండే కంటైనర్ గదిలో ఉన్నట్లు, ఆ మరుసటి రోజు సాయంత్రం మృతుడు గంగేశ్వర్ సింగ్ రక్తపు మడుగుల్లో పడిఉండటం చూసిన అక్కడ పనివాళ్ళు వెంటనే పోలీసులకు పిర్యాదు చేయటం జరిగింది.

ఘటనా స్థలం వద్ద ఉన్న అన్ని ఆధారాలను జాగ్రత్తగా సేకరించి భద్రపరచాలని, పరారీలో ఉన్న ఓం కుమార్ మరియు కైలాష్ కుమార్ ఆచూకీ కొరకు ముమ్మరంగా గాలించాలని, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కీలక ఆధారాలు సేకరించాలని, ఈ కేసు దర్యాప్తు అవసరమైన పలు సలహాలు, సూచనలు అధికారులకు ఎస్పీ గారు తెలియచేసినారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో హత్య కేసుగా నమోదు చేయడం జరిగిందని, ఇప్పటికే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ను రంగంలోకి దింపామని, కేసును అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపడుతున్నామని, ఈ కేసును వీలైనంత త్వరగా ఛేధించి నిందితులను పట్టుకొని వారికి శిక్ష పడేలా చేయటమే తమ పోలీసుల లక్ష్యమని తెలియజేశారు.

ఎస్పీ గారు వెంట ఒంగోలు డిఎస్పీ యు.నాగరాజు గారు, DSB DSP బి.మరియాదాసు గారు, ICCR ఇన్స్పెక్టర్ కె. రాఘవేంద్ర రావు గారు, తాలూకా సిఐ వి. శ్రీనివాసరెడ్డి గారు, ఎస్సై సైదులుమరియు సిబ్బంది ఉన్నారు.











